మనిషి

A Telugu Fortnightly సంపుటి 1 సంచిక 3



25-3-1990

మిసిమి

MISIMI

(A Telugu Fortnightly)

సంచిక 3 | 25-3-1990 | సంపుటి 1

విషయసూచిక

1. వా.....మనుడు

— జస్టిస్ ఆవుల సాంబశివరావు

2. మాతృభాషాబోధన ప్రాథమిక సూత్రాలు

— డా. రాధాకృష్ణ బూదరాజు

ఒక రూపాయి

వా.....మనుడు

(బలిచక్రవర్తి రాజప్రాసాదంలో దాన మందిరం)

— జస్టిస్ ఆవుల సాంబశివరావు

బలి చక్రవర్తి నిలబడి ఉంటాడు. రాజుగా నా ధర్మాన్ని అవలంబించి జైత్ర యాత్రలు చేసాను. ఆ ధర్మాన్ని గుర్తించ లేని అజ్ఞానులా దేవతలు?

శుక్రు: (హేళనగా) ధర్మం! ఆ దేవత లకా! అవసరం వచ్చినపుడు ఆయుధంగా వాడే పదమే గాని ఇది, దాన్ని వారు అచరించడానికి కాదయ్యా. దేవతలేమిటి! ధర్మమేమిటి!

బలి: దేవతలకు ధర్మం లేదా?

శుక్రు: ధర్మోపన్యాలు ఇతరులకు బోధించ డానికే గాని, వారు అవలంభించడానికి కాదు. ధర్మశాస్త్రాలన్నీ, మానవులకు, దానవులకేనట. వారికి కాదట.

బలి: (శుక్రుని కెదురుగా కూర్చుంటూ) దేవతలు మానవ లోకవాసులు కారని ఎరుగుదుం. కాని వారిలో కూడ ధర్మని రతి ఉండవద్దా?

శుక్రు: (ఈసడింపుగా) ధర్మనిరతీ లేదు. వాళ్లకు నీతినియమాలు లేవు. న్యాయ, అన్యాయాలు లేవు. అంతులేని స్వార్థమే వాళ్ల ధ్యేయం. స్వార్థమే ధర్మం. దాన్ని అవసరాన్ని బట్టి మారుస్తూ ఉంటారు.

బలి: మనం భూలోకాన్ని, అమరలో కాన్ని జయించింది భుజబలంతోనేకాని ఎక్కడా అధర్మ యుద్ధం చెయ్యలేదే. సాక్షాత్తు నీతికి మారుపేరైన మీ ఆధ్వర్యం లోనే కదా మనం యుద్ధం చేసిందీ. విజయాలు సాధించిందీను.

శుక్రు: విజయాలు సాధించావు కనుకనే నీ

బలి చక్రవర్తి నిలబడి ఉంటాడు. రాజుగా నా ధర్మాన్ని అవలంబించి జైత్ర యాత్రలు చేసాను. ఆ ధర్మాన్ని గుర్తించ లేని అజ్ఞానులా దేవతలు?

శుక్రు: (హేళనగా) ధర్మం! ఆ దేవత లకా! అవసరం వచ్చినపుడు ఆయుధంగా వాడే పదమే గాని ఇది, దాన్ని వారు అచరించడానికి కాదయ్యా. దేవతలేమిటి! ధర్మమేమిటి!

బలి: దేవతలకు ధర్మం లేదా?

శుక్రు: ధర్మోపన్యాలు ఇతరులకు బోధించ డానికే గాని, వారు అవలంభించడానికి కాదు. ధర్మశాస్త్రాలన్నీ, మానవులకు, దానవులకేనట. వారికి కాదట.

బలి: (శుక్రుని కెదురుగా కూర్చుంటూ) దేవతలు మానవ లోకవాసులు కారని ఎరుగుదుం. కాని వారిలో కూడ ధర్మని రతి ఉండవద్దా?

శుక్రు: (ఈసడింపుగా) ధర్మనిరతీ లేదు. వాళ్లకు నీతినియమాలు లేవు. న్యాయ, అన్యాయాలు లేవు. అంతులేని స్వార్థమే వాళ్ల ధ్యేయం. స్వార్థమే ధర్మం. దాన్ని అవసరాన్ని బట్టి మారుస్తూ ఉంటారు.

బలి: మనం భూలోకాన్ని, అమరలో కాన్ని జయించింది భుజబలంతోనేకాని ఎక్కడా అధర్మ యుద్ధం చెయ్యలేదే. సాక్షాత్తు నీతికి మారుపేరైన మీ ఆధ్వర్యం లోనే కదా మనం యుద్ధం చేసిందీ. విజయాలు సాధించిందీను.

శుక్రు: విజయాలు సాధించావు కనుకనే నీ

బలి: ఆచార్యదేవులు ఈనాడు చాలా పరా కుగా ఉన్నారు. దిగులుగా ఉన్నట్లు కనిపి స్తున్నారు. మిమ్మల్ని కలతపరిచే సంగతి ఏదైనా జరిగిందా?

శుక్రుడు: అవును కుమారా! నా మనస్సు చాలా కలవరం చెందుతూ ఉంది.

బలి: (ఆతురతతో) ఎందుకని గురుదేవా?

శుక్రు: ఏమని చెప్పను నాయనా! ఆ దేవతలు మంచివాళ్లు కారు. ఏవేవో పన్నా గాలు పన్నుతున్నారని నా అనుమానం.

బలి: వాళ్లకేం అపకారం చేశాం మనం?

శుక్రు: భూలోకంతోపాటు స్వర్గలోకాన్ని కూడా జయించావు కదా! వాళ్ల మత్సరా నికి కారణం అదే.

బలి: రాజధర్మాన్ని అనుసరించి మానవ లోకం దివిజ లోకం జయించానే కాని ఎవ్వరినీ ఎన్నడూ బాధ పెట్టలేదే (హింసించలేదే) న్యూనత పరచలేదే!

మీద ఆ దేవతలకు మత్సరం.

బలి: మరి, విజయాలను సాధించి, రాజ్యాన్ని సామ్రాజ్యం చేయడం రాజధర్మమని కదా ధర్మనిర్వేతల వాక్కు. మహేంద్రుడు యుద్ధాలు చేయలేదా? భూలోకం మీద దాడులుజరపలేదా?

శుక్రు: నాయనా! ఎంత అమాయకుడవయ్యా? వారు చేసిన పనే నీవు కూడా చేశావని వాళ్లకు కోపం. వాళ్ళు దేవతలు. నీవు దానవుడవు. జాతిద్వేషం వాళ్ల గుండెల్లో మండుతూ ఉంది.

బలి: స్వామీ! నేను దానవుణ్ణే. కాని మీ నీతి, ధర్మ ప్రభోధనలతో, పెద్దలు చెప్పిన ఋజువర్తనను అలవర్చుకున్నాను. మీ ఆదేశం పొందకుండా నేనేమీ చెయ్యలేదే? యుద్ధాలు చేసినప్పుడు, విజయాలు సాధించిన తరువాత, ఎక్కడైనా దారితప్పి కూడని పనులు చేసానా? ధర్మయుద్ధంలో జయించాం, మానవుల్ని, దానవుల్ని దేవతలన్నీ జయించిన తరువాత ఎవరినైనా ఇబ్బందుల పాలుచేసానా? అందర్నీ నా స్వంత బిడ్డలుగా చూచుకుంటున్నానే! ఎవరికీ ఏ లోటూ రాకుండా కాపాడుకుంటున్నానే! ఆర్తులకు, అర్థులకూ అడిగిందల్లా ఇస్తున్నానే! గోబ్రాహ్మణ సంరక్షణ సక్రమంగా నిర్వహిస్తున్నానే! ఇదంతా నా ధర్మంగా, మహోన్నతమైన నీతిగా అవలంభిస్తున్నానే! ఇందులో ఏమిటి అపరాధం?

శుక్రు: అపరాధం అల్లా నీవు దానవుడవు కావడం, వాళ్లు దేవతలు కావడం. ధర్మపరుడైన దానవుణ్ణి కూడా వాళ్లు సహించరు.

బలి: కనక కర్తవ్యం ఏమిటి గురుదేవా?

శుక్రు: నీ పరాక్రమాన్ని చూచి పారిపోయిన ఆ ఇంద్రుడు మిగాతా దేవతా ప్రభువులతో ఏదో కుట్రలు పన్నుతున్నాడని నా అనుమానం. అందరూ కలిసి నీకేదో అపకారం తలపెట్టారని నా భయం.

బలి: కానివ్వండి. అందరూ కలిసి దండెత్తినివ్వండి. ఎదుర్కొంటాను. ధర్మంగా పోరాడతాను. జయిస్తే జయిస్తాను. లేకపోతే ఓడిపోతాను. అందుకు నేను జంకను.

శుక్రు: (హేళనగా) నీ ఎదురుగా నిలిచి యుద్ధం చేసే సాహసం ఆ త్రిమూర్తులకే లేదు. కనక, నీతో పోరుకు తలపడరు. చాటుగా, మాటుగా మోసగించి నిన్ను రూపుమాపడానికి ప్రయత్నిస్తారని నా ఊహ.

ఇంతలో ద్వార పాలకుడు ప్రవేశం

ద్వార: మహాప్రభూ! ఒక బ్రాహ్మణ వటుడు దానానికి వేచి ఉన్నాడు. ఈ రోజుకి దానాలకు సమయం అయిపోయిందని చెప్పినా వినడం లేదు.

బలి: ఎంతమాట! అర్థిగా వచ్చిన బ్రాహ్మణ బాలకుణ్ణి వట్టిచేతులతో పంపతామా! ప్రవేశపెట్టు.

(ద్వారపాలకుడు వెంటరాగా వామనుడు ప్రవేశిస్తాడు. కాంతివంతమైన ముఖం. శరీరం. అయితే కుబ్జుడుగా అగుపిస్తాడు)

బలి: (సాదరంగా) రండి, ఆసీనులు కండి (అంటూ ఆసనం చూపిస్తూ) మీ నామధేయం?

వామ: (కూర్చుంటూ) నన్ను వామనుడంటారు. కాని దాపీర్థినై వచ్చిన నాఊరు పేరులు కావాలా రాజా?

బలి: వాటితో పనిలేదు. అయినా బ్రాహ్మణ సత్కారం, దానశీలతలో ప్రధాన స్థానం కలిగిఉంటుందని కద ధర్మప్రవచనం. అందుకని అడుగుతున్నాను.

ఏమయ్యా వటుడా! అంత గుంభ
ఉంచదలచుకున్నావా నీ సంగతి?
లేదు లేదు. నేను బ్రాహ్మణ
న్ని, ఈ రాజు దానగుణం లోకమెరి
బ్రాహ్మణ భక్తి, అందరకూ తెలి
అందుకనే దానం కోసం వచ్చాను.

(అనుమానంగా) ఇంత పసివాడివి!
దానం కావాలి? నీ తల్లిదండ్రులు
లేని అవసరాలు నీకు ఈ పిన్నవయ
లో ఏమున్నాయి.

ఏమిటి? గుచ్చి గుచ్చి ప్రశ్నలు
గుతున్నారు?

అడిగినదే తడవుగా దానమిస్తాడనే
ష్ట ఈ బలిరాజుకు ఉంది. అది నమ్మి
ిను. వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతాను.

ు: ఈ మాటకే వెళ్లిపోతానంటు
వు. అంటే నీవు కోరబోయే దానం
అవసరం లేదన్నమాట.

ఏమయ్యా రాజా! ఇవ్వనని నీవే
గూడదూ? నీ గురువు చేత చెప్పిస్తు

(వెంటనే) బలి చక్రవర్తికి నేను
వునని నీకెలా తెలుసు?

లోక ప్రసిద్ధులైన దానవాచార్యులు
శుక్రులవారినే ఎరుగనా?

అన్నీ మర్మాలు తెలుసుకునే వచ్చా
ిమాట!

గురుదేవా! అన్ని సంగతులు తెలు
న్న పిమ్మటనే వచ్చిన ఈ బ్రాహ్మణ
డు మన చెంతకు అర్థియై వచ్చాడు.
న కోరికను తీర్చడం రాజునైన నా
ం కదా! (వామను నుద్దేశించి)
కా! మీరు కోరే దానం ఏమిటి?

అడిగిందిస్తారు కదా!

అడిగింది లేదనేది ఈ బలిచరిత్ర
లేదు. తప్పకుండా ఇస్తాను.

వామ: మాట తప్పరు కదా?

బలి: ఎందుకీ సందేహం.

శుక్రు: వామనుని వంక తదేక దీక్షతో
చూస్తూ ఉంటాడు.

బలి: వామనా! మీకేం కావాలో చెప్పరేం?
ఎందుకీ సందిగ్ధం?

వామ: నాకు కావలసిందల్లా, మూడడు
గుల నేల. నా పాదాలు మూడు సార్లు
పెట్టగల చోటు.

బలి: ఇంత మాత్రానికేనా ఇంతసేపు సందే
హించారు? (బలిని ఇంకొక మాట చెప్పని
వ్వకుండా శుక్రుడు తటాలున లేచి
నించుంటాడు. ఆందోళనతో కంపించి
పోతూ ఉంటాడు).

శుక్రు: వద్దు! మహారాజా వద్దు. ఈ దానం
ఇవ్వవద్దు.

బలి: (తాను లేచి నిలబడి) (సంభ్రమా
శ్చార్యలతో) గురుదేవా! గురుదేవా!
మీరేనా ఈ మాటంటున్నది? ఒక
బ్రాహ్మణ వటుడు అడిగిన దానాన్ని
తిరిస్కరించమని పూజ్యపాదులు ఆదేశిస్తు
న్నారా?

శుక్రు: ఆదేశించడమే కాదు. వీలైనంత
మట్టుకు నివారిస్తాను.

బలి: (ఆశ్చర్యంగా శుక్రుని వంక
చూస్తూ) ధర్మశాస్త్ర పారంగతులైన
తమరు ఈ విధంగా సెలవిస్తున్నారా?

శుక్రు: ధర్మశాస్త్రాలన్నీ ఎరుగున్నవాణ్ని
గనుకనే నివారిస్తున్నాను. ఇతగాడు చేస్తు
న్నది పచ్చి మోసం. మోసాన్ని ధర్మంతో
ముడిబెడితే అధర్మం, అన్యాయం తప్ప
ఇంకేమీ మిగలదు.

వామ: మోసమా! శుక్రాచార్య! ఇందులో
మోసమేమిటి? మూడడుగుల చోటే గదా
నేనడిగింది.

శుక్రు: నీవు కోరేది మూడడుగుల చోటే అయితే, ఎంత పేదవాడైనా నీ తండ్రి తీర్చలేని కోరికా అది?

వామ: ఇచ్చే రాజు ఉన్నాడు గనుక వచ్చాను.

శుక్రు: చూడు వామనా! బ్రాహ్మణుడైన వాడు తనకు అవసరమైన వస్తువునే అడ గాలి. అనవసర కోరికలతో దానమడిగితే బ్రాహ్మణ ధర్మానికి భంగం తెచ్చినవాడవ వుతావు.

వామ: ఇందులో అవసరం లేనిదేమున్నది?

శుక్రు: తెలియక అడుగుతాను వామనా! మూడడుగుల నేలలో నీవు ఏమి చేయగ లవు? ఇల్లు కడతావా? మొక్కలు నాటు తావా? పూజకు పూలు పూయిస్తావా? ఏమి చేస్తావు? నిజంగా నీవు కోరేది నీ బాలపాదాలు మూడుసార్లు పెట్టే చోటే అయితే దానితో నీకేమి ఉపయోగం? నీ కుటుంబానికేమి ఉపయోగం?

బలి: (సానునయనంగా శుక్రునితో) ఆచార్యా! ఇన్ని అభ్యంతరాలు చెప్పి దాన మివ్వడం సబబు కాదు కదా? ఎందుకి వన్నీ, అడిగిన మూడడుగుల చోటు ఇస్తాను.

శుక్రు: అమాయకుడా! ఈ వామనుడు చేస్తున్న మాయను తెలుసుకోలేకుండా ఉన్నావు.

వామ: (కోపంగా) మాయా? ?

శుక్రు: మాయకాక ఏమిటి? ఎందుకూ పనికిరాని మూడడుగుల చోటును అడ గడం మాయకాదా? పెద్దలచాటున పెరిగే బాలుడు, దానం అడగడానికి రావడం మాయ కాదా? అవసరమైతే పెద్దలే అడగ వచ్చు కదా?

వామ: బాలురు దానం అడగకూడదా శుక్రాచార్యా?

శుక్ర: అడగవచ్చు, తన కవసరమైన వి దానమడగవచ్చు. అవసరమైతే అన్ని మడగవచ్చు. కాని మూడడుగుల ని ఒక బాలుడికి కావలసింది? ఇది ఏ కప్పిపుచ్చడానికి చేసిన కోరిక కాక మిటి?

వామ: (కోపంగా బలి వంక చూస్తు రాజా! మీ గురువు నీ దానవ్రతా భంగం చేయడానికి ప్రయత్నిస్తున్నా తన వితండవాదంతో నిన్ను తిరు పరచడానికి ప్రయత్నిస్తూన్నాడు. గిన దానం ఇస్తావా? ఇవ్వవా? ఇవ్వనం వెళ్లిపోతాను.

బలి: ఇస్తాను, వామనా! ఇస్తాను. నిస్సం హంగా ఇస్తాను.

శుక్రు: (హతాశుడై ఆసనంలో కూల తాడు) హతోస్మి. పాపం క్షమించుగాక

వామ: (హేళనగా శుక్రుని వంక చూస్తు దానవాచార్యా! ఇప్పుడేం చేస్తావు? ఇచ్చి మాటను తప్పుతాడా బలిరాజు?

బలి: తప్పను వామనా! నీవు కో మూడడుగుల నేల ఎక్కడ కావా కోరుకో.

వామ: సరే కోరుకుంటాను. ఇది చూడు.

'అంతవరకూ కుబ్జుడుగా వున్న వా నడు అంతై' మరింతై, ఆకాశ పథ ఎగిసే స్వరూపాన్ని పొందుతాడు. చక్రవర్తి ఆశ్చర్యచకితుడై చూ ఉంటాడు)

బలి: మీరు నిజంగా వామనులే ముందుగా వచ్చిన ఆబాలరూ ఏమైంది? ఈ పెనురూపం ఎక్కడను నచ్చింది? మీరెవరు?

వామ: (గర్వంగా) ఎవరినో తెలియ లేదా రాజా? విశ్వరూపిని. విశ్వం డను.

త్రివిక్రముడు: విశ్వవ్యాప్తిని. త్రివిక్రముడు. విష్ణుమూర్తిని.

బలి: (తల పంకిస్తూ) ఆచార్యదేవులు ప్పింది నిజమేనన్నమాట! అయితే త్రివిములు బ్రాహ్మణ బాలరూపంలో రావల న అవసరం ఏమిటి? విశ్వరూపికి మూడడుగుల చోటు ఎందుకు కావలసి వచ్చింది?

త్రివి: ఎందుకా బలిరాజా? నీ అహంకారాన్ని అణచడానికి.

బలి: అహంకారామా? నాకా? ఎక్కడ మూసారు అహంకారం? ఎప్పుడు మూసాను అహంకారాన్ని? కలలో కూడ అహంకారాన్ని ఎరగనే!

త్రివి: బలవంతుడనని గర్విస్తూ దేవతలో న్ని జయించడం అహంకారం కాదా? దేవతలు పూజ్యులని తెలియదా? పూజ్యులైన వారిని జయించడం అహంకారం కాదా?

బలి: (తీవ్రంగా) నేను చాటుగా మాటుగా వెళ్లి జయించలేదే! సైన్య సమేతంగా బాహాటంగా దేవలోకం మీద దండెత్తాను. వీరోచితమైన ధర్మయుద్ధం జరిపాను. అందులో జయించాను. ఇందులో అహంకారమేమిటి? తప్పెక్కడ? లోకాలను జయించడం రాజధర్మమని మీ విశ్వంభరులు అనుమతితోనే కదా ధర్మశాస్త్రాలు వ్రాయబడ్డవి?

త్రివి: గురువుగారి వికటవాదన బాగా పట్టబట్టించుకున్నావు రాజా. ఇంతకూ ఇస్తానన్న దానం ఇస్తావా? లేదా?

శుక్రు: (ఇంతలో శుక్రుడు తేరుకొని) కుమారా! ఇంత మోసమని తెలిసిన తరువాత దానమివ్వవలసిన అవసరం లేదు. ఈ త్రివిక్రముని చర్యను ఏధర్మమూ ఏ నీతీ సమర్థించవు. కనుక నీవు ఆ దానమివ్వవలసిన అవసరం లేదు.

త్రివి: (జుగుప్సతో) శుక్రాచార్యుల వారు క్రొత్త నీతులు వల్లిస్తున్నారు. ఇచ్చిన మాట తప్పడం అధర్మం కాదా?

శుక్రు: (చప్పున లేచి నిలబడి) త్రివిక్రముణ్ణని విర్రవీగబోకు విష్ణుమూర్తీ! సర్వజ్ఞుడనని భ్రమించబోకు. బలి చక్రవర్తి ఇచ్చిన మాట ఏమిటి? ఎవరికి? ఒక బాలుడికి. ఆ రూపంలో ఉన్న బాలునికి మూడు పాదాల చోటు ఇస్తానన్నాడు. ఆ పాదాలతోనే మూడడుగుల చోటూ తీసుకో.

త్రివి: (తికమక పడుతూ) నీవు బోధించిన శుక్రనీతినే త్రోసి రాజనే వాదాన్ని చెబుతున్నావు. వామనుడనైనా త్రివిక్రముడనైనా నేనే కదా?

శుక్రు: (గద్దిస్తూ) విష్ణుమూర్తివైనంత మాత్రాన సబబు తప్పకు. వామన రూపంలో మూడడుగులడిగావు కాని త్రివిక్రమ రూపంలో అడుగలేదు. చక్రవర్తి మాట ఇచ్చినది వామనునికి మూడడుగుల చోటు ఇస్తానని, త్రివిక్రమ రూపానికి కామాట మహారాజు ఇవ్వలేదే. మాట తీసుకుని ఆ తరువాత రూపం మారుస్తావా? కుబ్జరూపం నుండి బ్రహ్మాండమంతపుతావు? మాట తప్పుతున్నది నీవు త్రివిక్రమా! (త్రివిక్రమునికి సమాధానం తోచలేదు. బలి వంక చూస్తూ)

త్రివి: రాజా! ఈ తర్కవితర్కాలతో నాకు పనిలేదు. నా ఈమూడు పాదాలు పట్టే ప్రదేశాన్ని ఇస్తావా లేదా?

బలి: విషయమంతా తేటతెల్లమయింది. ఆచార్యదేవులు సెలవిచ్చింది అక్షరాల నిజమైంది. (త్రివిక్రమునితో) వారు చెప్పిన వాదానికి మీకు సమాధానం లేదు. మాట తప్పినది మీరు. అయినా కానివ్వండి. సాక్షాత్తు త్రివిక్రములు, విష్ణువే స్వయంగా దానమడిగితే కాదనడం దేనికి? తీసుకోండి.

శుక్రు: (ఆవేదనతో) బలీ! ఇంత జరిగినా ఈ దొంగకు దానం ఇస్తున్నావా?

బలి: (శుక్రుని వంక చూస్తూ) ఇస్తాను గురుదేవా! మీ మాట కాదనాలని కాదు. సాక్షాత్తు విష్ణుమూర్తే ''అర్థి'' అని అడిగాడు గనుక ఇస్తాను. (కృత నిశ్చయంతో త్రివిక్రముని వంక తిరిగి) స్వామీ! మీ దానం తీసుకోండి.

త్రివి: చాలా సంతోషం! (అని మొదటి రెండు పాదాలు పెట్టి భూలోక దేవలోకాలను ఆక్రమిస్తాడు. మూడవ పాదానికి చోటు లేదు).

త్రివి: బలి చక్రవర్తీ! మూడవపాదం ఎక్కడుంచమంటావు? మరెక్కడా చోటు లేదే!

బలి: (నిండైన నిబ్బరంతో) అందుకే గదా విష్ణుమూర్తులు ఈ వామనావతారం ఎత్తింది. నన్ను హత మార్చడానికే కదా ఈ ప్రయత్నమంతా! కానివ్వండి. సిద్ధంగా ఉన్నాను. మూడవ పాదం నా శిరస్సు మీదనే ఉంచండి. (అని క్రింద కూర్చుంటాడు).

శుక్రు: నాయనా! నాయనా! !

త్రివి: (జాలిగా) చక్రవర్తీ! త్రివిక్రమ రూపంలో ఉన్న నా పాదం నీవు భరించ లేవు. నలిగిపోతాయి.

బలి: (నిశ్శలంగా) లేదు త్రివిక్రమా, దానికి జంకను. నాకన్ని విషయాలూ అర్థమయినాయని ఇందాకనే చెప్పాను. మీరు దేనికోసమై వచ్చారో ఆ పని పూర్తి చెయ్యండి. అయితే ఒక క్షణం (శుక్రాచార్యులకు పాదాభివందనం చేస్తూ).

బలి: గురుదేవా! గురుదేవా, ఏడుగడగా నన్ను ఇంతకాలం నడిపారు. కనురెప్పగా కాపాడారు. అమోఘమైన మీ ఆశీస్సులతో ఇంతవాడనైనాను. మనసారా మీకు కృతజ్ఞతాంజలి ఘటిస్తున్నాను. అంతిమ సమయం ఆసన్నమైం సెలవిప్పించండి.

శుక్రు: (కంటి కొలకుల నీరు ధారాకారగా) తండ్రీ! వెళ్లిపోతున్నావా! ఎం మహాపురుషుడవయ్య నీవు! ఈ దేవతా ఉన్నా నశించినా, భూలోకం ఉన్నం కాలం, సూర్యచంద్రులు వెలిగేంతవరకు దానశీలతకు ప్రతిరూపమై, మారుపేరై కీర్తి స్థిరస్థాయిగా నిలబడుతుంది. వెళ్లిరా (తన ఆశ్రువులు బలి శిరస్సుపై ఆశీర్ దాక్షితలుగా రాలగా తల నిమురుతాడు)

బలి: (తిరిగి పద్మాసనం మీద కూర్చొ త్రివిక్రమా! ఇక మీ పని పూర్తి చెయ్యండి

త్రివి: (ఎంతో అనుతాపనతో త మూడవ పాదం బలి తలనై పెట్టగా బరువుకు బలి నలిగిపోతాడు).

శుక్రు: (ఆవేదనతో) నాయనా! బలీ! కర్కశ దేవతల క్రూరత్వానికి బలైపో నావా? (కోపంతో త్రివిక్రముని చూచి) ఏమి త్రివిక్రముడవోయి నీవు ఏమి విష్ణుమూర్తివి? సిగ్గు వేయడం లేదు ఈ ఘాతుకం చేసినందుకు?

త్రివి: నేను చేసినది ధర్మ సంస్థా అందుకే ఈ అవతారమెత్తాను.

శుక్రు: నువు చేసింది ధర్మ సంస్థాప అధర్మాన్ని అవినీతిని ప్రతిష్ఠించా అందుకే ఈ అవతారమెత్తావు?

త్రివి: శుక్రాచార్య! హద్దుమీరుతున్నావు

శుక్రు: (ఆగ్రహంతో) హద్దు మీరు న్నానా? అయితే శాపమే ఇస్తాను నీక

త్రివి: (ఆశ్చర్యంతో) నాకా! శాపమ

శుక్రు: హేళనగా (త్రిమూర్తులలో ఒ నని కులకబోకు. ధర్మాన్ని, సత్యా పరిరక్షించవలసిన నీవు ఈ మోసాన్ని తప్పుడు పనిని చేశావు. శాపార్హుడవైనావ

ఈ అవతారమెత్తిన నిన్ను త్రివిక్రముడిగా ముందు తరాలు గుర్తుంచుకోవు. కొంచెపు ఆకారంతో వచ్చి, కొంచెపు బుద్ధితో వంచన చేసిన ఈ నీఅవతారాన్ని వామనుడగానే లోకం గుర్తిస్తుంది. (పండ్లు కొరుకుతూ) ఇక ఈ పగటి వేషం చాలించు. **ఫో..వా..మనా!**

బలి: (కలత చెందుతూ) నీవు, నాకు, శాపమివ్వగలవా?

శుక్రు: ఇవ్వగలను. ఇస్తాను. నాధర్మ దానాన్ని యావత్తూ వినియోగించి మరీ ఇస్తాను. ఇంత మోసం. ఇంత ద్రోహం చేసిన నీకు, పుణ్యాత్ముడైన నా చక్రవర్తిని బలిగొన్న నీకు, శాపంకాక మరేమిటి?

మాతృభాషాబోధన
ప్రాథమిక సూత్రాలు

— డా. బూదరాజు రాధాకృష్ణ

1-1. మాతృబాషను పాఠశాలల్లో బోధించటం అచిరకాలంగా జరుగుతునే ఉంది. కానీ బోధన విధానాలను సూచించే ఏకైక సిద్ధాంతంగాని, బోధనకు పూర్తిగా సమర్ధంగా పనికివచ్చే ఏకైక పద్ధతులు లేవు. ఉన్నంతలో చాలా దేశాల్లో కొద్ది మార్పులతో ఏదో ఒక సంప్రదాయబద్ధ విధానాన్నే అవలంబిస్తున్నారు. ఆచరణ లను చర్చించటం ఈ వ్యాస లక్ష్యంకాదు. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాల ప్రకారం మాతృభాషాబోధనకు సర్వసమ్మతమైన సిద్ధాంతాలనూ ఆచరణ పద్ధతులను సూచించటమే ప్రస్తుత వ్యాస లక్ష్యం. భాషల పుట్టుపూర్వోత్తరాలను గురించి, స్వరూప స్వభావాలను గురించి, బోధనప ద్ధతులను గురించి సంప్రదాయసిద్ధంగా వస్తున్న అనేకాభిప్రాయాలతో ఆధునిక భాషాశాస్త్రానికి మౌలికంగా విభేదాలు న్నాయి. ఈ వ్యాసంలో భాషాశాస్త్రీయ భావాలను నిర్దేశించటమే ప్రధానం. సంప్ర దాయ పద్ధతులతో ఉన్న సామ్యవైషమ్యా లను సూచన ప్రాయంగా ప్రస్తావించటం మాత్రమే జరుగుతుంది.

1-2. ఆధునిక భాషాశాస్త్రం భాషో త్పత్తి క్రమం అంత ముఖ్యాంశమని భావిం చదు. భాషా నిర్మాణక్రమం మీదా స్వరూప స్వభావాలమీదా వ్యవహారం వాడుక. ఆ వ్యవహారం రెండు విధాలు. 1. వాగ్వ్యవహారం. 2. లిఖిత వ్యవహారం. లిఖిత వ్యవహారం సమున్నత దశలో సాహి త్యం/సారస్వతంగా పరిణమిస్తుంది. భాషాసమష్టికి మౌఖిక వ్యవహారంలో ఉన్న రూపమే ఆయువుపట్టు. వాగ్వ్యవహా రంలో మాత్రమే భాషాభివ్యక్తి సంపూ ర్ణంగా ఉంటుంది. లిఖిత భాషలో ఉచ్చా రణ, ఉనికి, స్వర భేదం, లయ, సంధి పద్ధతి వంటివి ఎప్పుడూ పూర్తిగా ప్రతి బింబించవు. ఒక వ్యక్తి ఉచ్చరించే ధ్వనుల న్నిటినీ ఏ లిఖిత భాషారూపంలోనూ రాసి చూపటం జరగలేదు-జరగటం లేదు. కేవలం శాస్త్రగ్రంథాల్లో మాత్రమే భాషలోని పదజాలాన్నీ వాక్యాలనూ వాటి కున్న సమస్త విలక్షణతలలో రాయటం సాధ్యమవుతుంది. అనేక సంకేతాలతో చిహ్నాలతో కూడిన శాస్త్రలిపిని బోధ నలో ఉపయోగించటం సాధారణంగా సాధ్యమయ్యే పనికాదు. అవసరమూ కాదు. మౌఖిక భాషను ఏ విద్యార్థీ ఏ ఉపాధ్యాయుడూ తాను సొంతంగా సృష్టిం చలేడు. కానీ అనుకరించగలడు. అందు వల్ల భాషాబోధనలో-ముఖ్యంగా మాతృ బాషా బోధనలో-ప్రాథమిక విద్యార్థికి భాషకు వాగ్రూపంలో వినిపించటమూ అతడిచేత స్పష్టంగా మాట్లాడించటమూ ప్రప్రథమ చర్యకావాలని భాషాశాస్త్రజ్ఞులు అభిలషిస్తారు. అనుకరణ, అనుసరణలవల్ల మాత్రమే భాషాపాటవం సహజంగా లబ్ధమ వుతుంది. ఆకారణంచేత అక్షరాలను గుర్తుపట్టించటంతో దిద్దించటంతో ఒక్క మాటలో'అక్షరాభ్యాసం'లో మాతృ భాషాబోధన ఆరంభించటం శాస్త్రీయ పద్ధతికాదని భాషాశాస్త్రజ్ఞ లంటారు.

1-3. ప్రస్తుతం ఒకటో తరగతినుంచీ విద్యార్థికి లిఖితరూపంలోని పదాలను చూపి అక్షరాలు గుర్తుపట్టించి తద్వారా

ిదాలను నేర్పటం మాతృభాషాబోధన ధానంగా ఉంది. భాషాశాస్త్రం ఈ పద్ధ ని మూడు మౌలిక కారణాలవల్ల అమో ించదు. 1. భాష ధాతురూపంలో పుట్టి, న్ని ప్రత్యయాలు చేర్చుకొని పద ాపం పొంది, వాక్యరూపానికి విస్తరించిం ే సాంప్రదాయిక విశ్వాసం విశ్వస ీయం కాదు. అందువల్ల పదపరిచయం ధమకర్తవ్యమనే భావనను ఆమోదిం ిం. 2. భాషాపాటవం విద్యార్థి నేర్చిన ాల సంఖ్యమీద ఆధారపడిందనే అభి ాయం శాస్త్రీయం కాదు. ఆయా ాలు ఏ భాషాభాగానికి చెందినవో తెలు ుకొని వాక్య నిర్మాణం సాధించగలమనేది ్రాంతి. అదే నిజమయితే నిఘంటువుల ్వారాగాని, కేవలం 'వ్యాకరణ' గ్రంథాల ్వారాగానీ భాషలు నేర్వటం సాధ్యం ావాలి. అలా ఎక్కడా జరగటం లేదు. ్లేషణ పరిజ్ఞానానికీ/శక్తికీ భాషాపాటవా ితో సంబంధం లేదు. మాతృభాషలో ుహావిద్వాంసుడైన రచయితకు భాషావిశ్లే ణ విధానాలు తెలియకపోవచ్చు. విశ్లేషణ ేత్త అయిన వ్యక్తికి భాషలోని జాతీ యాలు, నుడికారాలు స్పష్టంగా తెలియక పోవచ్చు. 3. ఒక భాష ఏ విధంగా ాడుకలో ఉందో నేర్పటానికి బదులు, అది ఎలా ఉండాలో నిర్దేశించే సాంప్రదా ాయిక విధానాలు, జీవద్భాషా లక్షణాలను ిస్మరించడానికే పనికివస్తాయి. సజీవంగా ున్న మాతృభాషను అసహజ నియమ ద్ధం చేయటాన్ని భాషాశాస్త్రజ్ఞులు ంగీకరించరు.

1-4. సంప్రదాయ బోధనాపద్ధతుల ికారం పాఠ్య గ్రంథాల్లో పద్యవచన పాఠా ్వారా బోధిస్తున్నాం. దైనందిన సంభా ణల్లో వ్యవహారంలోఉన్న భాషారూపా ాలూ సంవాదాలనూ చాలా తక్కువగా ోధనలో ఉపయోగిస్తున్నాం. వ్యాస ాన వంటి ప్రక్రియల్లోవాడే వచనంలో ప్రశ్నలూ సమాధానాలూ చర్చలూ వాదో పవాదాలూ వివరణలూ చాలా తక్కువగా ఉంటాయి. సుదీర్ఘ వాక్యాలు ఎక్కువగా ఉంటాయి. సాధారణ వాక్యాలకన్నా అసా ధారణ వాక్యాలే అధికంగా ఉంటాయి. నిత్యకృత్యంలో వాడుకలో ఉన్న వాక్యని ర్మాణ క్రమం సాహిత్యకవచనంలో తక్కువ. ఇక కవిత్వ విషయం చెప్పనక్క రలేదు. గణ యతిప్రాసల కోసం, లయ కోసం, తాళంకోసం కవితా భాషలోని వాక్యనిర్మాణ క్రమం అనేక సందర్భాల్లో అసాధారణంగా ఉంటుంది. పదాడం బరం, అర్థవైచిత్రీకవితా లక్షణాలు. అందు వల్ల ప్రాథమిక స్థాయిలోని భాషాబోధన సహజ సంభాషణాత్మకంగా ఉండాలంటే ప్రాథమిక స్థాయి పాఠ్యగ్రంథాల్లో కవి తాంశం-అసాధారణ భాషాలక్షణం- సాధ్య మయినంత తక్కువగా ఉండాలని భాషాశా స్త్రజ్ఞులు అభిలషిస్తారు. జానపదగే యాలు, పిల్లలపాటలు సహజత్వానికి దగ్గ రగా ఉంటాయి కాబట్టి వాటినే మొదట నేర్పాలనీ, సంవాదాత్మకంగా పాఠ్యాంశా లను నేర్పాలనీ వాదిస్తారు.

1-5. భాషాపరిజ్ఞానం, వ్యాకరణం వంటి కొన్ని విషయాల్లో భాషాశాస్త్రానికీ సాంప్రదాయిక విశ్వాసాలకూ మౌలికమైన విభేదాలున్నాయి. బడిలో చేరేనాటికే తన మాతృభాష నిర్మాణక్రమం, దాని ప్రధాన లక్షణాలూ విద్యార్థికి సహజ సిద్ధంగా తెలుసని భాషాశాస్త్రజ్ఞులు నిరూపిస్తు న్నారు. భాషలో ఏ ప్రయోగం తప్పో ఏది ఒప్పో విద్యార్థికి తెలుసు. అయితే ఈ తెలివిడి ప్రధానాంశాలకు మాత్రమే పరి మితం. ఒక భాషను ద్వితీయ భాషగా నేర్చేవారుచేసే చిన్న చిన్న తప్పులేవీ మాతృభాషా విద్యార్థి చేయడు. మాతృభా షలోని వాక్యాంశాలకూ, నిర్మాణక్రమా నికీ, ధ్వని సంఘటనకూ సంబంధించిన పరిజ్ఞానం విద్యార్థికి స్వతసిద్ధంగానే

ఉంటుంది. అయితే ఆయా లక్షణాలను విశ్లేషించగల వివరించగల 'నేర్పు' అతడికి ఉండదు. ఆ నేర్పునే మాతృభాషాబోధన అతనికి కలిగిస్తుంది. నిత్య వ్యవహారంలో పరిమిత కుటుంబ ప్రయోజనాల్లోలేని భాషాంశాలను నేర్పటమే మాతృభాషాబోధనకు లక్ష్యం కావాలి. అన్యభాషల నుంచి ఎరువుగా తెచ్చుకొన్న ధ్వనులు. పదాలు, పదబంధాలు, అర్థవిశేషాలు అతడికి అందుబాటులో లేవు. వాటిని వయోజన ప్రయోజన దృష్టితో నేర్పటమే మాతృభాషా బోధనకు పరమావధి. భాషను నేర్పట మంటే ఈ దశలో భాషలోని లోతుపాతులను, ఉత్తమలక్షణాలను, అసాధారణ ప్రయోగ వైచిత్రినీ నేర్పటమే. నేటికి మనలో చాలామంది దృష్టిలో ''వ్యాకరణం'' అంటే ఏవో కొన్ని సూత్రాలూ ఉదాహరణలూ రాసి ఉన్న 'గ్రంథ' మనే, అది గ్రంథమన్నమాట నిజమేగాని అదే వ్యాకరణం కాదు. వ్యాకరణం భాషకు సహజసిద్ధమైన లక్షణం. ఆ లక్షణం మాతృభాషనునేర్చే విద్యార్థికి సహజంగా సంక్రమించిందే గాని కొత్తదికాదు. మన కున్న వ్యాకరణ గ్రంథాలు పూర్వభాషలో ప్రధానంగా సాహిత్య భాషలో ఉన్న లక్షణాలను చెప్పేవేగాని ఈ కాలపు భాషాధర్మాలను వివరించేవి కావు. ఈ గ్రంథాల్లోని లక్షణాలను బోధించినందువల్ల ఈ కాలపు విద్యార్థికి సమకాలిక భాషాస్వరూపం గాని పూర్వకాల భాషాలక్షణాలు గాని స్పష్టంగా తెలియకపోగా కలగాపులగపు కృత్రిమ భాషాలక్షణాలు పట్టువడి రెంటికీ చెడ్డ రేవడి అయిపోతున్నాడు. ఇది పరిహరణీయం.

1-6. మాతృ భాషాబోధన పేరిట ప్రాచీన భాషాసాహిత్య వ్యాకరణాలునేర్పే సందర్భంలో మరికొన్ని అవలక్షణాలు ప్రవేశించాయి. ఏ సామాజిక రాజకీయ పరిస్థితుల ప్రభావానికి లోనయి ఒక రచయిత కావ్యరచన చేశాడో, అతడి [illegible] కత లేమిటో, అతడి ప్రభావం సమ కుల మీద, తరువాతి కాలం వాళ్లు ఎంతగా ప్రసరించిందో, ఆ రచన ను ఈనాటి విద్యార్థులు నేర్చుకోవలసి మిటో పాఠ్య ప్రణాళికగాని బోధన ప్ర కగాని సూచించటం లేదు. దానికి తా ఆధునిక భాషారూపాలున్న ఆధు సాహితీ ప్రక్రియలను అతిముఖ్య భావించటం పెద్ద లోపం. ప్రపంచ ఎక్కడా వర్తమాన భాషాసాహిత్యాల్ని రించి ప్రాచీన భాషా సాహిత్యాలు నేర్ప లేదు. అభిరుచి, అభినివేశం ఉన్న విద్ ఉన్నత విద్యాభ్యాసం చేస్తూ అభిమ విషయాలుగా నేర్చుకోవలసిన వా ప్రాథమిక విద్యార్థికి అన్నప్రాశన న ఆవకాయ పెట్టినట్లుగా నిర్బంధ విధ నేర్పటం మనకే తగిపోయింది!

1-7. పై వాటికి తగ్గట్లు ప్రాథ స్థాయి బోధనకు కావలసిన మౌలిక ప ధన జరగలేదు. మౌలిక పదాల (ba Words) పట్టికలు లేవు. స్థాయీభే ప్రకారం నేర్పవలసిన పదవాక్యపట్ట స్తిరీకరణ (gradation) జరగలేదు పున్య పట్టికలు (frequency Coun లేవు. వీటి మీద ఆధారపడి రచిం పాఠ్యగ్రంథాలు లేవు. ఆయాస్థాయు చెందిన విద్యార్థుల పరిజ్ఞానంలో ఉ పదాలనూ వాడుకలోఉన్న పదాల (Passive and active Vocabulari పద పదార్థాల పౌనఃపున్య సంబంధాల (Frequency difference words and meanings) దించి వర్గీకరించి చెప్పిన మౌ గ్రంథాలు లేవు. నూతన భావనల మాతృభాషలోని మౌలిక పదాలతో చించి చెప్పే నిఘంటువులు ఉపాధ్యా లకు గ్రంథాలయాల్లో నయినా అందు టులో లేవు. అత్యంత వ్యాప్తిలోఉ

దేశ్యపదాలనూ ధ్వనులనూ బోధించటం తొట్ట తొలి అవసరమైనా మాతృభాషా విద్యార్థికి అన్యదేశ్యాల అన్యభాషాధ్వనులను కూడా దేశ్యాలతోబాటు ఒకేసారి బోధించే యత్నంవల్ల, స్వభాషాజ్ఞానం కుంటుపడి అన్యభాషాజ్ఞానం వంటపట్టని దుస్థితి ఏర్పడుతున్నది. ఈ పద్ధతులను భాషాశాస్త్రం హర్షించదు.

1-8. భిన్నవర్గాల నుంచి సామాజిక పరిస్థితుల నుంచి ఆర్థిక స్థితిగతుల నుంచి వచ్చిన విద్యార్థులకు ప్రామాణిక భాషా ధ్వని స్వరూపాన్ని స్పష్టపరిచే ప్రయత్నం కూడా జరగటం లేదు. సంస్కృతంలోనే ఉచ్చారణ నుంచి తొలగిపోయిన 'ఋ'ల వంటి ధ్వనుల అక్షర రూపాలనూ, తెలుగువారి వాడుకలో ఏనాడూలేని 'ఐ, ఔ'ల వంటి సంధ్యక్షరాల (diphthongs) లిపి రూపాన్నీ, వందల సంవత్సరాల క్రితమే వ్యవహార చ్యుతమయిన బండి 'అ'నూ, అచ్చు రాక ముందు (అంటే 18వ శతాబ్దికి ముందు) వాడుకలోనే లేని, ఈ శతాబ్దంలో కాదు గదా గత సహస్రాబ్దంలో నయినా అర్థభేదకం కాని అరసున్ననూ ఇంకా మాతృభాషా విద్యార్థికి బోధించటం భాషాశాస్త్రజ్ఞులు ఎన్నటికీ ఆమోదించలేరు. అసలు ఉచ్చారణకూ లిపికీ మధ్యనున్న సంబంధాన్నీ అసంబంధాన్నీ తెలియ జెప్పటం మన బోధనా విధానంలోనే లేదని చెప్పవచ్చును. మహాప్రాణోచ్చారణ ఈ రోజుల్లో బాగా చదువుకున్న వాళ్ల ఉచ్చారణలో కూడా నిర్దుష్టంగా నియతంగా లేదు. విజాతీయమైన ఈ ఉచ్చారణ ఇంకా మిగిలివుంటే, అది ఏ కొద్ది మంది సంస్కృత భాషా పరిచయాధిక్యంగల వాళ్లలోనే లెక్కకు మిగిలివుంది. అర్థభేదకత్వం కోల్పోయిన 'ధ, థ' లను ఇంకా ప్రత్యేక వర్ణాలుగానే సూచిస్తూ బోధిస్తున్నాం. ఇదంతా అవ్యవస్థకే దారితీస్తున్నది గాని మాతృభాషా జ్ఞానాభివృద్ధికి దారితీయటం లేదు. ఉచ్చారణలో ఉండి కూడా లిపిలో లేని 'd, f' ధ్వనుల విషయం ఎవరూ పట్టించు కోవటం లేదు. ఇది మన దౌర్భాగ్యం. ఉచ్చారణ పద్ధతులను వివరించటం ఈనాటికీ మన పాఠ్యప్రణాళికలో చోటు సంపాదించలేదు.

1-9. ఏ భాషలోనయినా దానిదంటూ ప్రత్యేకమయిన వాక్య నిర్మాణక్రమముంటుంది. ఆ క్రమమేమిటో మాతృభాషా విద్యార్థికి సహజ సిద్ధవాక్య ప్రయోగంలో తెలుసు. కానీ దాన్ని విశ్లేషించి వివరించే నేర్పు ఉండదు. వాక్య నిర్మాణాల్లో వ్యాప్తిభేదాలనుబట్టి, క్లేశ తారతమ్యాలనుబట్టి అంతరువు లుంటాయి. ఒకే అభిప్రాయాన్ని, భావాన్ని, అనుభవాన్ని భిన్నపదాల ద్వారా, ప్రయోగాల ద్వారా, వాక్యాలద్వారా అభివ్యక్తం చేయవచ్చు. మాతృభాషా విద్యార్థి వాటి సాధారణ రూపాలను ప్రదర్శించ గలడుగాని, సంక్లిష్ట రూపాలను ప్రయోగించనూ లేడు. విశదీకరించనూ లేడు. వయస్సు, విద్యాస్థాయి, సామాజిక సంపర్కం, అనుభవం పెరిగేకొద్దీ సంక్లిష్ట నిర్మాణాలు కూడా అనుభవ సిద్ధమవుతాయి. ఆ నిర్మాణ వైచిత్రినీ, అర్థవిశేషాలనూ బోధించటమే మాతృభాషా బోధనలో ప్రధాన ధ్యేయం కావాలని భాషా శాస్త్రజ్ఞుల అభిలాష. వాక్య రచనలో విషయ ప్రాధాన్యాన్నిబట్టి ఎన్నిరకాల మార్పులు చేయవచ్చో, ఒక వాక్యాన్ని మరో వాక్యంగా పరివర్తించే పద్ధతులేమిటో భాషాబోధకులు నేర్పాలి. సామ్యాన్నిబట్టి విద్యార్థి కృతకంగా కల్పించే పద, పదార్థ, వాక్యభేదాల్లోని పొరపాట్లేవో, ప్రామాణిక భాషలో వాటి స్వరూప స్వభావలేమో ఉపాధ్యాయుడు చెప్పగలగాలి. ఇది అసలు జరగటమే లేదనటం అతిశయోక్తికాదనుకుంటాను.

1-10. ప్రామాణిక భాష' అనే మాట కూడా సంప్రదాయ పండితులు కొకవిధంగా, భాషాశాస్త్రజ్ఞులకు మరోవిధంగా అర్థమవుతున్నది. వ్యాకరణ 'గ్రంథ' సూత్రబద్ధమైనదే ప్రామాణికమని సంప్రదాయవాదుల భావన. ఆ గ్రంథాల్లోని సూత్రాలు వర్ణించిన భాషాలక్షణాలు ప్రాచీన కవితా భాషకేగాని ఆధునిక భాషకు ఎవరూ పూర్తిగా సూత్రీకరించలేరని, సూత్రకర్త శక్తిలోపం భాషకూ ఏకైక ప్రమాణం లేదని కూడా వారు నిరూపించారు. వ్యాకరణాలు-అదే వ్యాకరణ గ్రంథాలు-పూర్తిగా కాకపోయినా చాలావరకు 'సాహిత్య ప్రమాణాన్ని' మాత్రమే వర్ణించి, తదవ్యతిరేక లక్షణాలు తప్పని వాటిని నిషేధించాయి. తప్పొప్పులు దేశకాల పాత్రానుగుణంగా మారేధర్మాలని చాలామంది గుర్తించటం లేదు. భాష సమాజ ధర్మాను గుణమనీ, సమాజ నిర్మితమైన ధ్వనిసంకేతమనీ, వారు గ్రహించటం లేదు. ఏనాటి సమాజమూ ఏకాండంగా ఏక రూపంలో లేదు. సమాజంలో వృత్తులూ అంతరాలూ ఉన్నట్లే వాటినిబట్టి వచ్చిన భేదాలూ ఉన్నాయి. ఉంటాయి. ఏ సమాజమూ పరిమిత ప్రదేశంలో జన్మాది జన్మాంతం స్థిరంగా లేదు. ఉండటం లేదు. అందువల్ల ప్రాంతీయ భేదాలున్నాయి. ఉంటాయి. సమాజమంతా ఏకైక విద్యాస్థాయిలో లేదు. అందువల్ల తారతమ్యాలుంటాయి. భౌగోళిక సామాజికార్థిక వృత్తిలింగ వయో భేదాలవంటివి ఏ సమాజానికీ తప్పవు. వాటికి తోడు కాలభేదం. ఇన్ని భేదాలున్న ప్రపంచానికి ఏకైక ప్రమాణ ముంటుందని భ్రమించటం న్యాయం కాదు అయితే ఇన్ని వైవిధ్యాలమధ్య కొంతయినా ఏకత్వం లేదనుకోవటం కూడా భ్రాంతే. ఆ ఏకత్వమే లేనప్పుడు ఒక భాష సమాజమంటూ ఉండదు. సగటు ఏకత్వంగల సగటు భాషనూ దాన్ని వాడే సగటు సమాజాన్నీ, అందలోని సగటు మనిషినీ గుర్తించటం అసాధ్యమేమీ కాదు. ఆ సగటు సమాజంలోని సగటు మనిషివాడే సగటు భాషే ప్రమాణ భాష. అది మూర్త వస్తువు కాదు. ఆ మాటకొస్తే భాష అనేది కూడా మూర్త వస్తువుకాదు. కాని ఆ అమూర్త (abstract) భాషా లక్షణాలనే ప్రామాణిక భాషగా నిరూపించి, బోధించటం అసాధ్యం కాదు. భాషాశాస్త్రజ్ఞులు మాతృభాషా బోధనలో సమకాలిక ప్రామాణిక భాషలోని ఉచ్చారణ పద్ధతిని వాక్య నిర్మాణ విధానాలను, అర్థవిశేషాలను బోధించటమే, విశ్లేషించి నేర్పటమే మాతృభాషా బోధనకు పరమ ప్రయోజనమనీ, లక్ష్యమనీ, ధ్యేయమనీ విశ్వసిస్తారు.

1-11. 'సగటు' ధ్వనుల సంగతి ముందు పరిశీలిద్దాం. ఏ ఒక్క వ్యక్తీ అన్ని సమయాల్లోనూ, ఏ ఇద్దరు వ్యక్తులూ సర్వ సమయాల్లోనూ ఒకే విధంగా ఒకే ధ్వనిని ఉచ్చరించరు. ధ్వని శాస్త్రజ్ఞుడు వాడే సున్నితమైన పరికరాలను ఉపయోగించి గాని (Sound Spectograph etc.), శ్రద్ధాసక్తులతో స్థానకరణ ప్రయత్న భేదాలను గమనించి గాని ఈ వాస్తవాన్ని గుర్తించ వచ్చు. ధ్వన్యుత్పత్తిలో ఎంతో కొంత భేదం ఉన్నా ధ్వని స్వభావాన్ని సగటు ధర్మాల ప్రకారం గుర్తించి భిన్న ధ్వనులను వర్గీకరించవచ్చు. మనిషి ఉత్పత్తి చేయగల, ఉచ్చరించగల ధ్వనులన్నీ ఏ భాషలోనూ అర్థ భేదకాలు కావు. అర్థభేదకత్వం గల ధ్వనులను 'వర్ణాలు' (Phonemes). లంటారు. అవి ఒక్కో భాషకు పరిమితంగా కొన్ని మాత్రమే ఉంటాయి. వాటిలో కూడా అన్ని ధ్వనులూ అన్ని స్థానాల్లో (పదాది, పద మధ్య, పదాంత స్థానాల్లో) అన్ని సంధుల్లో

ఏక విధంగా ఉండవు. అర్థ భేదకంగా ఉంది. అనితర వ్యాప్తిలోఉన్న ధ్వనులే వర్ణాలు. వాటిని అర్థభేదకాలయిన జంట పూటలద్వారా గుర్తించవచ్చు. ఏదయినా ఒక ధ్వని విశేషం చేరికవల్లగాని, తొలగింపు వల్లగాని అర్థభేదం సాధ్యమయితే అది కూడా ఆ భాషలో ప్రత్యేక వర్ణమవుతుంది. మాతృభాషా బోధనలో (ద్వితీయ భాషాబోధనలో కూడా) సహజసిద్ధమైన వర్ణాలు ఆధారంగా ఉచ్చారణ నేర్పటం ప్రధమకర్తవ్యంగా ఉండాలని భాషాశాస్త్రజ్ఞులు వాదిస్తారు. విదేశీయులో అన్యమాండలిక భాషలో మాట్లాడిన ప్పుడు 'ఏస'గా వినిపించిన ధ్వనులు అర్థబోధకత వల్లనే శ్రోతలకు స్పష్టమవుతాయి. వర్ణోచ్చారణనూ, వర్ణోత్పత్తి భేదాలనూ బాల్యంలోనే నేర్పినందువల్ల విద్యార్థి భావిజీవితంలో స్పష్టోచ్చారణ, శిష్టోచ్చారణ సాధించగలదని గుర్తించాలి.

1-12. ప్రపంచంలోని ఏ భాషలోనూ ఉచ్చరిత ధ్వనులన్నీ గాని వర్ణాలన్నీగాని లిపిబద్ధం కాలేదు. అర్థస్పష్టత కోసం గ్రాహ్యత కోసం ఆయా కాలాల్లో వాడుకలోకి వచ్చిన ప్రత్యేక వర్ణాలకు లిపి సంకేతం ఏర్పాటు చేసుకోవలసి వుంటుంది. అలా కొత్త లిపి భేదం భాషలో ఏర్పడినంత మాత్రాన ఆ లిపి సంకేతంగాని, ఆ వర్ణంగాని కాలాంతరంలో వాడుక నుంచి తొలగిపోవచ్చు. తెలుగులో ఒకనాడు వాడుకలోఉన్న 'ఱ' కారం వందల సంవత్సరాల క్రితమే వాడుకనుంచేగాక లేఖన సంప్రదాయం నుంచి కూడా తొలగిపోయింది. అలా వ్యవహార భ్రష్టమైన వర్ణాలను బోధించటం నిష్ప్రయోజనకరం. కొత్తగా వాడుకలోచేరిన నూతన వర్ణాలకు లిపి సంకేతం ఏర్పడకపోయినా వాటివ్యాప్తిని విశదీకరించటం ద్వారా విద్యార్థి ఉచ్చారణ పద్ధతికి మెరుగులు దిద్దటం అవసరం. 'x, f' ధ్వనులను పలికేటట్లుచేసి, అవి ఎక్కడెక్కడ ప్రయోగించాలో చెప్పటం కూడా అంతే అవసరం. అయే సందర్భాల్లో ఏమిరాసి ఏమని పలుకుతామో బోధించటం అత్యవసరం. ప్రాథమికస్థాయి విద్యార్థులచేత పదే పదే ఉచ్చరింప జేయటం అవసరం. అనుకరణ, అనుసరణ, సాధనల ద్వారా మాత్రమే ఉచ్చారణ నైపుణ్యం అలవడుతుంది. తెలుగులిపి ధ్వని విధేయమనీ, మనం పలికినట్లే రాస్తామని, రాసినట్లే పలుకుతామనీ భావించటం కేవలం భ్రాంతి. కొంచెం ఆలోచించి స్వయంగా పరీక్షించుకుంటే ఉపాధ్యాయులే ఆ విషయం గ్రహించ గలరు. స్పష్టోచ్చారణ, సక్రమోచ్చారణకే శిష్టతా చిహ్నాలని గమనించాలి.

1-13. మాతృ భాషాబోధన ప్రాథమిక స్థాయిలో పదాలతో మొదలుపెట్టడం శాస్త్రీయంకాదని ఇంతకుముందే ప్రస్తావించాం. భాషోత్పత్తి ధాతువులతో పదాలతో మొదలయిందన్న భ్రమను మొదట వదిలించుకోవాలి. పసిపిల్లవాడు 'అత్త, తాత, చెట్టు' వంటి ఏక పదాలు వాడటంతో భాషను నేర్చుకోవటం మొదలయిందనే వాదన సరయిందికాదు. ఆయా పదార్థాలను గురించి ఏక పదంలో చెప్పినా తన భావం మొత్తాన్నే వాటి ద్వారా సూచిస్తున్నాడని గ్రహించాలి. మనస్తత్వ శాస్త్రంలోని గెస్టాల్ట్ (Gestalt), ప్రాచీన భారతీయ వైయాకర్తల, నైయాయికుల 'స్ఫోటవాదం' ఒకటేనని గుర్తించాలి. అర్థోక్తులు కూడా అర్థవంతంగా ఉండటానికి కారణం వాటి ద్వారా కూడా పూర్తి భావాన్ని తెలియబరచ గలగటమేనని గుర్తించాలి. ఆధునిక వార్తాసిద్ధాంతం (modern communication theory) సూచించే రొద (noise) వంటి ధ్వని సమూహంవల్ల అర్థబోధ దెబ్బతింటుంది. వక్తృభావన వాక్యరూపంలో ప్రకరణం

మీద ఆధారపడి వర్ణసంఘటనతో శ్రోతకు అందుతుంది. భాషోత్పత్తి విశ్లేషణ (analysis) రూపంలో గాక సంశ్లేషణాత్మకంగానే (Synthetically) మొదలయింది. విశ్లేషణ ప్రాథమిక విద్యాలక్ష్యం కాదు. ఉన్నత విద్యాభ్యాసంలో అభిమాన విద్యగా భాషాధ్యయనంచేసే సమయంలో భాషావిశ్లేషణ, వ్యాకరణ లక్షణజ్ఞానం, సాహిత్యాభిరుచి, ఛందోలంకారాది లక్షణ పరిచయం వంటివి ధ్యేయాలవుతాయి.

1-14. మాతృ భాషాబోధనలో ప్రాథమిక స్థాయిలో ఆధునిక ప్రామాణిక భాషను మాత్రమే బోధించాలి. విద్యార్థి ఏదో ఒక వర్గ మాండలికానికి, ఏదో ఒక ప్రాంత మాండలికానికి వ్యవహర్తగా ఉండక తప్పదు. అతడికి ఆధునిక వార్తా సాధనాల ద్వారా, ఆధునిక సాహిత్యం ద్వారా వాగ్రూపంలోనూ లిఖితరూపంలోనూ ప్రచరితమవుతున్న ప్రామాణిక భాషారూపాన్ని పరిచయం చేయటమే మాతృ భాషాబోధనకు పరమావధి. విద్యాస్థాయి పెరిగేకొద్దీ విశ్లేషణాత్మకంగా విద్యార్థికి స్వతస్సిద్ధంగాఉన్న మాతృ భాషా వ్యాకరణాన్ని విడమరచి చెప్పాలి. మాతృ బాషను అనిమాన విద్యగా నేర్చేవాళ్లకు మాత్రమే పూర్వభాషా లక్షణాల పరిచయం, పూర్వ భాష అయినంత మాత్రాన దాంట్లో పండితుడై తీరాలని భావం ప్రమాదకరం. సహజం సజీవం అయిన మాతృ భాషలో తన భావనలను (Concepts), ఆలోచనలను కొనసాగించ గలిగే సమర్థతనూ, స్పష్టంగా నిర్దుష్టంగా వ్యక్తీకరించగల నైపుణ్యాన్నీ కలిగించటమే మాతృ భాషాబోధనకు ప్రధాన లక్ష్యం. మాండలిక పదాలనూ వాటి అర్థాలనూ ఆధునిక ప్రామాణికభాష ఆధారంగా అవగాహన చేసుకోగల నైపుణ్యం కలిగించటం అత్యవసరం. ఆధునికభాషలో మాండలిక వైవిధ్యమున్నదనే సాకుతో ప్రాచీన సాహిత్యభాషను బోధించటం లక్ష్యవిరుద్ధం. అలాంటిదే అటు ఉపాధ్యాయుడికీ ఇటు విద్యార్థికీ జన్మసిద్ధంకాని అన్య భాషను-ముఖ్యంగా వాడుకలోలేని సంస్కృత పదాలతో సమాసాలతో గ్రాంధికభాషను బోధించటంవల్ల విద్యార్థి ఆలోచనాశక్తి మందగిస్తుంది; అస్పష్టమవుతుంది.

1-15. ప్రతి భాషలోనూ దానికి విలక్షణమైన వాక్య నిర్మాణ పద్ధతులుంటాయి. మాతృ భాషాబోధకులు సాధారణ సులభ నిర్మాణ క్రమాలను గుర్తించి విద్యా స్థాయితోబాటు క్లిష్ట నిర్మాణాలను పరిచయం చేయటం ఎక్కువ చేయాలి. పదబంధ నిర్మాణానికి వాక్య నిర్మాణక్రమానికీ ఇచ్చినంత ప్రాధాన్యం పదజాలం నేర్పటానికి ఇవ్వకూడదు. ఒక భాషావిలక్షణత సిద్ధాంతరీత్యా ఆ భాషలోని శబ్దసంపద మీద కాక వాక్య రచనావిధానం మీదనే ఆధారపడి వుంటుందని గుర్తించాలి. మౌలికమైన వాక్య విన్యాసాలను పరిచయం చేసేటప్పుడు వాక్యగతంగా పదాల పరిచయం కూడా ఎటూ జరుగుతుంది. నిఘంటువులోని పదాలన్నిటిని నేర్పినా వాక్య నిర్మాణంలోని మెలకువలనూ, అర్థవైచిత్రినీ, ప్రయోగ వైవిధ్యాన్నీ అవగతం చేయలేం. ఒకే భావాన్ని ఎన్నివిధాల వాక్యాల్లో ఎన్ని రకాల శైలుల్లో ఎప్పుడు ఎలా వ్యక్తం చేయవచ్చునో తెలుసుకున్న విద్యార్థికి పదసంపదను పరిపుష్టం చేసుకోవటం కష్టసాధ్యంకాదని గమనించాలి. చిన్నపిల్లలు అనుకరణ, అనుసరణలంటే ముచ్చట పడతారు. ఒక నమూనా ఆధారంగా రకరకాల వాక్యాలు నిర్మించే అవకాశం కల్పించినందువల్ల వాళ్లతో అంతర్నిహితంగా ఉన్న సృజనాత్మకత బహిర్గతమవుతుంది. ఒక వాక్యమిచ్చి అందులోఉన్న అక్షరాల క్రమం మార్చటం ద్వారా కొత్త మాటలు సృష్టించమంటే విద్యార్థి భావనాశక్తితోబాటు మేధాశక్తికూడా గొప్పగా

ా పొందుతుంది. అక్షరాలను, వర్ణా
ు, పదాలను, పదసంబంధాలను ఉన్న
ుంలో నుంచి మార్చిగాని, అవసరమైతే
మాటలు వగైరాలను ప్రత్యామ్నా
ంగా వాడిగాని వాక్య పరివర్తన (tra-
formation of sentences) అభ్యా
ం చేయిస్తే అదో వినోదంగా ఆటగా
ుమించి విద్యార్థుల బుద్ధివికాసానికి
ద్ధపడుతుంది. సహజ పద్ధతిలో భాషా
ుపం విస్తరిస్తుంది.

1-16. భాషాశాస్త్రీయ విధానాల
ారం మాతృ భాషాబోధన సాగించేట
ుడు ప్రాథమిక దశలో సంభాషణరూ
లో సంవాద రూపంలోఉన్న వాక్యా
ను నేర్పాలి. వాక్యంలోని భిన్నవర్ణాల
్చారణ పద్ధతులు వివరించి పిల్లలు
ుకరించేందుకు పురికొల్పాలి. ప్రాథ
క వాక్యాలనూ వాటి నిర్మాణ క్రమాన్ని
ుయినంత సహజంగా, స్పష్టంగా, విరు
ంగా పదే పదే పలికించి అభ్యాసం
్ర అవి విద్యార్థుల మనసుకు హత్తుకో
ా చేయాలి. వాక్య సందర్భంలో వచ్చే
ాటలనూ వాటి అర్థాలనూ సందర్భశు
ా వివరించాలి. మాండలిక విభేదాలను
ుసనంతలో వివరించాలి. ఇలా అభ్యాసం
ుంచే వాక్యాలు నేటి భాషలోవే కావాలి
ని ప్రాచీన కవితాభాషలోవి కాకూడదు.
ప్రాథమిక వాక్యవిన్యాసాన్ని నేర్పిన
ుపాత అటువంటి అనేక వాక్యాలను
ద్యార్థులు స్వయంగా నిర్మించేందుకు
ోత్సహించాలి. ఉచ్చారణ, వాక్యగతమైన
ిక, స్వర భేదంవల్ల వచ్చే అర్థభేదాలూ
ిటికప్పుడు బోధించాలి. వాక్యాల్లోని
ాటు చాలాసార్లు పునరుక్తమయిన తరు
ా కొత్తమాటలు వాడి కొత్తాపాతా
ా విన్యాసాలు నేర్పాలి. ప్రాథమిక
ులోని ద్వితీయ దశలో మాత్రమే లిపి
యం మొదలు పెట్టాలి. ఉచ్చరించే
ులకూ రాసే అక్షరాలకూ మధ్య
నున్న పరస్పరమయిన వర్ణాలను, ఒక్కో
వర్ణం పరిధిలో ఉండే ధ్వని భేదాలను
ఉపాధ్యాయుడు స్వయంగా ఉచ్చరించి
విద్యార్థులు అనుకరించేలా చూడాలి.
లిపిలో లేనివర్ణాలు ఎక్కడ వస్తాయో,
వాటిని ఎలా రాసి ఎలా చదవాలో పలకాలో
అప్పుడు వివరించాలి. నేటి వాడుకలోగాని
ఉచ్చారణలోగాని లేని వర్ణసంకేతాలయిన
అక్షరాలను నేర్పనేకూడదు. లేఖనానికీ
ఉచ్చారణకూ సంబంధించి పద స్థాయిలో,
పదబంధ స్థాయిలో, వాక్య స్థాయిలో విడివి
డిగానూ సంధి సంహితల్లోనూ కనిపించే
వినిపించే భేదాలనూ ఉపాధ్యాయుడు
తాను గుర్తించి విద్యార్థులకు
స్పష్టపరచాలి.

1-17. వాక్య స్వరూపం బోధపరచిన
తరువాత వాక్యాంతమైన ఉపవాక్యాలనూ
పదబంధాలనూ జాతీయాలనూ పద భేదా
లనూ (నామ విశేషణ క్రియాది భేదా
లనూ) వివరించాలి. మొదట నేర్పిన
వాక్య విశేషానికి కొన్ని కొత్తమాటలను
గాని, ప్రత్యయాలనుగాని చేరుస్తూ కొత్త
కొత్త పెద్ద పెద్ద వాక్యాల నిర్మాణక్రమాన్ని
నేర్పాలి. ఇలా అంతకుముందు నేర్పిన
వాటికి కొత్తవాటిని చేర్చినందువల్ల సాతచ
దువు గట్టిపడుతుంది. కొత్తదేదో నేర్చు
కున్న సంతృప్తి కూడా కలుగుతుంది.
వాక్య గత విషయాలు సహజమైనవీ వినో
దాత్మకమయినవీ సంస్కృతిని ప్రతిబిం
బించేవీ అయితే మంచిది. ఇక్కడే ఉపా
ధ్యాయుడి సృజనాత్మకత బయటపడి
విద్యార్థులను ఆకట్టుకొంటుంది. సాధా
రణ నిర్మాణక్రమానికి విరుద్ధంగా ఉండే
వాక్యవిన్యాసాలను బట్టిపెట్టించినా తప్పు
లేదు. ఎందుకంటే నిత్యవ్యవహారంలో
ఎప్పుడోగాని వాటి అవసరం కలగదు.
వ్యాప్తి తక్కువైన విన్యాసాలను విద్యార్థి
మరిచి పోకుండేందుకు ఈవిధానం పనికివ
స్తుంది. అలాగని అన్ని సందర్భాల్లోనూ

ఇది ఆచరణీయం కాదు. సంభాషణలూ సంవాదాలూ నేర్పేటప్పుడు వాక్య విన్యాసాల్లో పెద్ద మార్పులు చేయరాదు.

1-18. బోధన కాలంలోని అత్యధిక భాగాన్ని విద్యార్థులచేత అభ్యాసం చేయించడానికే వినియోగించటం ప్రాథమిక విద్యాబోధనలో చాలా ముఖ్యం. అనుకరణ, అనుసరణ, అభ్యాసాలవల్ల నేర్చిన విషయాల విస్మృతీ వాటిని ధారణలో నిల్పుకోగల శక్తీ అభ్యాస సమయానికి అనుగుణంగా దీర్ఘకాలికమూ సుస్పష్టమూనని భాషాశాస్త్రజ్ఞుల నిరూపణ. తరగతిలో ప్రాథమికస్థాయి విద్యార్థి గడిపే సమయంలో 85 శాతం అభ్యాసానికీ, 15 శాతం బోధనకూ వినియోగించి నందువల్ల భాషాపాటవం అభివృద్ధి అవుతుందని అంచనా. ప్రావీణ్యస్థాయి ఎప్పుడూ బోధనాభ్యాస సమయానికి విలోమానుపాతంలోనే ఉంటుందని భాషాశాస్త్రజ్ఞులు తెలుసుకున్నారు.

1-19. ఈ వ్యాసంలో భాషాశాస్త్రపద్ధతిలో మాతృ భాషాబోధనను ప్రాథమికస్థాయిలో ఎలా నిర్వహించాలో స్థూలంగా నిర్దేశించటం జరిగింది. ప్రతి సందర్భంలోనూ ఉదాహరించలేదు. అందుకు వ్యాస విస్తరభీతి ఒక కారణమైతే ఉపాధ్యాయులు స్వయంగా ఊహించగలరనే విశ్వాసం మరోకారణం. ఈ పద్ధతులను పాశ్చాత్య దేశాల్లో పాటించి బహుళ ప్రయోజనాలు సాధిస్తున్నారు. మనం అనుసరించాలంటే మన విద్యావిధానం మార్పులు చేయక తప్పదు. ఈ పద్ధతి బోధనకు కావలసిన ఉపకరణాలను సి చేసుకోవటంతోబాటు, పాఠ్య ప్రణాలను సమూలంగా సవరించటంతోబా ఉపాధ్యాయ శిక్షణావకాశాలను కూడా రించవలసి వుంటుంది.

1-20. ఏ సిద్ధాంతం, ఏ ఆచ పద్ధతి ఉపాదేయమనుకున్నా ప్రాథ లోపాలను ముందుగా సవరించుక తప్పదు. ప్రాథమిక పదజాలాన్ని, పె పున్య పట్టికలనూ సిద్ధం చేయటం సు కార్యం కాదు. క్షణాల్లో నెరవేరేదీ కా విద్యా (పరిశోధక) సంస్థల సహాయ కారాలతో కంప్యూటర్లను వినియోగి యినా సరే ఈ ప్రాథమిక కర్తవ్యం నె ర్చక తప్పదు. శిక్షణావకాశంలేని ఉపా యుల ఉపయోగం కోసం ఈ విధానా వివరించే కరదీపికలను సిద్ధం చే చటం మంచిది. బోధన మనస్తత్వ శా వేత్తలతోబాటు భాషాశాస్త్రజ్ఞులను కూ అనుసంధానం చేసి ఈకార్యక్రమా నిర్వర్తించటం ఎంతో అవసరం.

(1986 నవంబరు 17వ తేదీన భ బోధన పద్ధతులను గురించి ఎన్.సి ఆర్.టి. వారు హైదరాబాదులోని ఎ సి.ఇ.ఆర్.టి.లో నిర్వహించిన చర్చా షిలో చదివిన పరిశోధన పత్రమిది. ప్ రణకు అనుమతించినందుకు వారికి కృ జ్ఞతలు).

Printed, Published and Edited by Sri ALAPATI RAVINDRANATH for an
at M/s Kala Jyothi Process Pvt. Ltd. 1-1-60/5, Iftekar Mansion Lane
R.T.C. X Roads, Musheerabad, Hyderabad-500 020.

Phone: 67148/66909.
Grams: CARDI CAP.
Telex: 0425-2043 NAAP IN

AN ADVANCED

TECHNOLOGY

FOR AN IMPROVED

QUALITY OF LIFE

NATCO

NATCO FINE PHARMACEUTICALS PVT. LTD.
Regd off: 1-10/12, Ashoknagar, Hyderabad-500 020.